# బేగమ్

రచన :

జి. వెంకటరావు.

★

గడచిన దినాలన్నీ జ్ఞప్తికిరావడము మొదలిడాయి. అప్పుడు బేగమ్ చిన్నది. కులాసాగా ఆడుకునేవారము. అందులో వారి అమ్మ నాన్న ఏమి అభ్యంతరపెట్టేవారు కారు. మానాయనమ్మమాత్ర మప్పుడప్పుడు సణిగేది. అంటు మడి తడియంటూ తురకలంటే ఆమెకు అస్పృశ్యలట. అమ్మ ఒప్పుకునేదికాదు. నేను చేసిన ప్రతిపనిని సమర్థించడములో అమ్మ యెంతో ఆనందము పొందేది. నాన్నకు ప్రతిపని కిట్టేదికాదు. కాని అమ్మను చూస్తే భయపడేవారు. అందులో బేగమ్ అంటే ఆయనకు ఎంతప్రేమ అనుకున్నారు. ప్రథమకారణము ఆయనకు ఆడసంతతి లేకపోవడము రెండో కారణము ఆమె అమాయకత్వము. ఆ నిర్మలత్వము, ఆ ఔధార్యత, అమ్మ మరి చెప్పక్కరలే బేగమ్ అంటే పడిచచ్చేది. ఇక నన్నుకూడ అంత ప్రేమ తో చూచిందోలేదోనని నా నమ్మకము. మాయింటిలో బేగమ్ కూడ ఒక భాగస్వామిని అయింది. తురకల కులములో పుట్టినా, ఆమెలో ఈ సద్భావము, ప్రేమ, సదాచారము, సత్ప్రవర్తన, ఎలా అలవటిల్లేయోనని ఆలోచించేవాడిని. వారి తాతలదాదిగా ఆంధ్ర దేశములో నుండిపోవుటచే మాటలలో తెలుగు తత్వము లీనమైపోయింది. వారి యాచారాలన్ని ఒకమాదిరిగా మరచిపోయేరు.

అందులో బేగమ్ అమ్మను చూచినవారెవరు ఆమెను మహమ్మదీయ స్త్రీ అనుకోరు. ఆ కట్టు, ఆతీరు, ఆ వాక్చాతుర్యము ఆ నడత తెలుగు స్త్రీలనుమించి ఉండేది. ఆమె సద్భావము, ఆదరణ, ఐకమత్యతచూస్తే, నాకు నమస్కారము పెట్టాలనిపించేది. అసలు నాకు భాగాజ్ఞానము తెలీసేవఱకు వారిని ఆంధ్రులే అనుకునేవాడిని. ఎదురుగుంటా ఇల్లాయె. 'ఓ' అంటే వాళికి వినబడేది. మా అమ్మ, బేగమ్ అమ్మ ఒక్కగర్భ జనితులలా సంచరించేవారు. ఏంటోనేనంటే వారికి ప్రత్యేక అభిమానము, ఆదరణ, మర్యాదఉండేది. నేను ఎన్నో మహమ్మదీయ ఇళ్లను చూచితిని. అచ్చే నాకెంత అసహ్యమనిపించేది. కాని బేగమ్ యింటిని యెప్పుడు మల్లిపూవులా ఉంచేవారు. ఎంత శుభ్రతఅనుకున్నారు. వారి అమ్మకి ఆమె ఉదయము మొదలు రాత్రివఱకు ఏవోపనులు చేస్తూనే ఉండేది. అబ్బా, ఆదిన మెంతహాయి అనిపించేది. అమ్మా నాన్న, ఎంత మురిసిపోయేవారు బేగమ్‌ను చూచి అచ్చ తెలుగు పిల్లలాచేసేవారు క్రొత్తచీర, క్రొత్తజాకెట్టు. అమ్మా అన్నయ్యకు నమస్కారము పెట్టమంటే, ఎంతవినయంగా, ఎంత భక్తిగావచ్చి నమస్కారము చేసేది. నేచెప్పడముమరచేను. బేగమ్‌నాన్న మాయూరిలో అసిస్టెంటు సర్జను ఆజాతిలో పుట్టినా, ఆయన హృదయమెంత మెత్తనిది అనుకున్నారు. ఇప్పటి కిరాతకృత్యాలు చూస్తుంటే ఒళ్లుపులకరిస్తుంది. రత్నగర్భితమైన భారతభూమిని రక్తధారలతో దింపిన యీ ఉన్మత్తులను చూస్తే ప్రతి భారతీయులు తలఒగ్గవలసిందే. అశోకుడు, బౌద్ధుడుపుట్టిన శాంతి నిలయమై, శశ్యశ్యామలమైన జన్మభూమిలో అడుగడుగునకు ప్రాణభీతి నెలకొల్పిన తోటి సోదరులను తలంచుకుంటే ఏభారతీయుడు అశ్రుధారలు విడువకుండా ఉంటాడు. అభాగ్యభారతము, ఆయనవ్యాఖ్యానాలు వింటూంటే ప్రతివాడు ఉద్రేకపూరితుడయ్యేవాడు. ఆయన ప్రతిపని ధర్మయుక్తమై వెలిగేది. ఆయన జీవితములో నెన్నడు ఒకరిని కష్టపెట్టలేదని పేరు పడ్డాడు.

ఇక బేగమ్ నాకు ఎంత క్రమశిక్షనేర్పేది. అబ్బా ఒకరోజున రావడము అలస్యమయింది అంటే, ఏమన్నయ్యా, నిన్నడిగేవారు లేరా, నీయిష్టమువచ్చినట్టు తిరుగుతావు. ఆరోగ్యము పాడైతే ఎవరౌతారు. చూడు ముఖమెలా నీరసగానున్నదో, సమయానికి భోజనము అలవడించుకోమంటే వినవుకదూ ఇంకాఎన్నో నాపై అధికారమంతా ఆమెదేలా భావించేది. నా సౌఖ్యమంతా ఆమె విద్యుక్త ధర్మములాచూచేది. ఆరోజేదో పనిమీద చిన్నా